


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

శనివారం 02-11-2024

4 పేజీలు



# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

- రైతుకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1600 కోట్ల బకాయిలను విడుదల చేసి కూటమి ప్రభుత్వం రైతులకు బాసటగా నిలిచిందన్న మంత్రి దుర్గేష్
- వారం రోజుల్లో ఎర్ర కాలువ ముంపుకు గురైన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అందిస్తామని హామీ
- గ్రామీణ ప్రాంతంలోని ప్రతి పల్లెకు జలజీవన్ పథకం ద్వారా రక్షిత మంచినీటిని పారదర్శకంగా అందిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధికి మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి కృషి చేస్తామని స్పష్టం చేసిన మంత్ర కందుల దుర్గేష్
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మంత్రి కందుల దుర్గేష్





నిడదవోలు రూరల్ నవంబర్ 1 మనం న్యూస్ కూటమి ప్రభుత్వంలో రైతే రాజు అని, రైతుకు సేవ చేసేందుకే కూటమి ప్రభుత్వం ఉన్నదని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.శుక్రవారం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు , స్థానిక నాయకులు అధికారులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, వెంటనే వారి ఖాతాలో నగదు జమ చేసి రైతులను ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1600 కోట్లను రైతు ఖాతాలకు జమ చేసి బాసటగా నిలిచిందన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలకు సొమ్ము జమచేయడం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం సేకరించి గడువులోపు సొమ్మును చెల్లించకుండా రైతులను నానా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. రైతు భరోసా పేరుతో గత ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేశామన్నారు.కూటమి ప్రభుత్వం రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధరగా కామన్ వెరైటీ 75 కిలోలకు 1725/-లు, గ్రేడ్ "ఏ" వెరైటీ కి రూ. 1740/- లు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఇది రైతులకు బాసటగా నిలిచే ప్రభుత్వమని రైతు పండించిన ధాన్యాన్ని వారు ఏ మిల్లు కైనా పంపించుకునే అవకాశాన్ని రైతులకు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం తేమ సాకుతో రైతులను ధాన్యం కొనుగోలు విషయంలో అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో 17 శాతానికి కొంచెం అటు ఇటుగా ఉన్నా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించామన్నారు.త్రాగు నీరు అవసరాలకు కేంద్ర ప్రభుత్వం జలజీవన్ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తే ఆ నిధులను కూడా గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతంలోని ప్రతి పల్లెకు జలజీవన్ పథకం ద్వారా రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో పారదర్శకంగా ముందుకు వెళుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.నిడదవోలు రూరల్ మండలంలో గత జూలై మాసంలో వచ్చిన ఎర్ర కాలవ వరద ఉధృతి వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వారం రోజులు లోగా అందించడం జరుగుతుందని ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. భూ యజమానితో పాటు కౌలు రైతుల హక్కులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ మేరకు చట్టాన్ని కూడా రూపొందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అంతర్గత రహదారులు, డ్రైన్లు వంటి పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా ఆర్ అండ్ బి రహదారులకు కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే ఆ రహదారి పనులను కూడా చేపట్టడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి నిడదవోలు నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల కష్టకాలంలో కూడా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. పేద ప్రజలకు బాసటగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీపుర్ల కుమారి, స్థానిక నాయకులు కోమటిపల్లి సుబ్బారావు, సింహాద్రి రామకృష్ణ, వీరపనేని బాలాజీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ. సత్యనారాయణ, కోమటపల్లి రామదాసు, తహసిల్దార్ పీఎన్ డి ప్రసాద్, ఎంపీడీవో వివివి ఎస్ రామారావు స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఏ రాష్ట్రంతో పోల్చినా మన ఆంధ్రప్రదేశ్ లో

## నిరుపేదలకు అందించే పింఛన్లు సొమ్ము పది రెట్లు ఎక్కువ



**ఒకేసారి పెంచి ప్రతి మాసం 1 వ తేదీ ఉదయాన్నే ప్రతి గడపకు పింఛను సొమ్ము అందిస్తున్నాము. రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు, నవంబర్ 1, మనం ప్రతినిధి:పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం బగ్గేశ్వరం గ్రామంలో శుక్రవారం సామాజిక పింఛన్లను ప్రతి గడపకు వెళ్ళి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని,వారితో కలసి దీపావళి కాకరపువ్వొత్తులు వెలిగించి లబ్దిదారులకు పింఛను సొమ్మును మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క పాలకొల్లు నియోజక వర్గంలో 29 వేల మంది లబ్ధిదారులకు రూ 12.12 కోట్ల పెన్షన్ల సొమ్ము పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం రాష్ట్రం మీద రూ 14 లక్షల కోట్ల అప్పుల భారం పెట్టినా ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే 1 వ తేదీ ఉదయాన్నే పెన్షన్ సొమ్ము ప్రతి గడపకు వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పింఛన్లు దారులకు పంపిణీ చేసే సొమ్ము ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పది రెట్లు ఎక్కువ అని, దేశంలోనే మన రాష్ట్రం అత్యధిక పింఛన్లు పంపిణీలో ప్రథమ స్థానం ఉందని అన్నారు.పెంచిన పెన్షన్లను ప్రతి నెల మొదటి రోజునే లబ్ధిదారులతో పాటు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుకు కూడా జీతాలు అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ 250 రూపాయలు మాత్రమే పింఛను సొమ్ము పెంచేవారని, మన ప్రజా ప్రభుత్వంలో విడతల వారీ కాకుండా ఒకేసారి పెంచి మూడు నెలలు బకాయిలు కలిపి లబ్దిదారులకు అందజేశామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాలు పెంచమని మాట అటుంచి మాకు జీతాలు 1 వ తారీఖు ఇవ్వండి మహా ప్రభో అనేవారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాని అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,యంపిడివో యన్. ఉమామహేశ్వరరావు, నాయకులు కోడి విజయ భాస్కర్, బోనం చినబాబు, మామిడిశెట్టి పెద్ది రాజు, పాలవలస తులసీ రావు, బందెల భాస్కరరావు, కోటి వీరభద్ర రావు, పాముల రజినీ కుమార్, ఇంటి శ్రీరాములు, పెనుమత్స శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లు పేద వర్గాలకు భరోసాగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.



భీమవరం, నవంబర్ 1, మనం బ్యూరో:శుక్రవారం ఉండి మండలం ఎన్.ఆర్.పి అగ్రహారం ఎస్సీ కాలనీ చర్చి ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించి, కొంతమంది లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ల నగదును అందజేసి వారి యోగక్షేమాలపై ఆరా తీశారు. అనారోగ్యంగా ఉన్న పాలపర్తి ప్రకాశంకు రూ.15 వేలు, దివ్యాంగురాలు అయినా పాలపర్తి పోలమ్మకు రూ.6 వేలు, వయోవృద్ధులు మద్దా రామారావు, ముర జయరాజు, వితంతువు మల్లగిరి దానమ్మ లకు రూ.4 వేలు చొప్పున పింఛన్ సొమ్మును జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంలో లబ్ధిదారులతో మాట్లాడుతూ మీకు ఎప్పటినుండి పెన్షన్లు వస్తున్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారా అంటూ పెన్షన్ దారులను పలు వివరాలును జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల నుండి సంతృప్తికరమైన సమాధానము రావడంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. పసుపులేటి సూర్య కిరణ్, కె.జగన్నాథం, దుర్గా శివప్రసాద్ లు మేము పూర్తి దివ్యాంగత్వం కలిగి ఉన్నామని, మాకు మెడికల్ పెన్షన్ క్రింద రూ.15 వేలు అందడం లేదని, రూ.6 వేలు దివ్యాంగుల పెన్షన్ అందుతుందని, రూ.15 వేలు అందేలా సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతానికి పింఛన్ల సైట్ అప్డేషన్ లో ఉందని, తిరిగి ప్రారంభం కాగానే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ ఒకటో తేదీని నూరు శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని అన్నారు. పెన్షన్ దారులు ఎవరు ఇబ్బంది పడకుండా అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఒక ఎన్ ఆర్ పి అగ్రహారం ఎస్సీ కాలనీలో 125 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ తో పాటు పి డి ఎస్ క్రింద బియ్యం, కందిపప్పు, పంచదార తదితరాలను అందజేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షలు లబ్ధిదారులకు రూ.96 కోట్లు పింఛన్ల మొత్తాన్ని ఉదయం నుండి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు సాయంత్రం కల్లా నూరు శాతం పెన్షన్లు పంపిణీ లక్ష్యంగా అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డి.ఆర్.డి.ఏ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీఓ పెన్షన్స్ టి.మురళీకృష్ణ, డీఎస్ఓ ఎన్ సరోజ, ఇంచార్జ్ తహసిల్దార్ కె.నాగార్జున, ఎంపీడీవో రవీంద్ర, ఈవో పి ఆర్ డి రెడ్డి, గ్రామ సర్పంచ్ సురవరపు వెంకట కనకదుర్గ, ఎంపీటీసీ మున్నలూరి సువర్ణ లక్ష్మి, కార్యదర్శి జెవిపి నాయుడు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు భవన నిర్మాణ కార్మికుల ధర్నా



గొల్లప్రోలు,మనం న్యూస్ గొల్లప్రోలులో శుక్రవారం శ్రీరామచంద్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు.స్థానిక సాయిబాబా గుడి వద్ద కొంతసేపు ఆందోళన నిర్వహించిన కార్మికులు అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నాకు దిగారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని నినాదాలు చేశారు.గడచిన కొంత కాలంగా ఇసుక లేకపోవడంతో పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. నెలలు తరబడి పనులు లేకపోవడంతో ఆకలితో పస్తులు ఉంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు తమ తక్షణం పనులు కల్పించాలంటూ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.తదనంతరం మండల పరిధి చేబ్రోలు గ్రామంలో గల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసం వద్దకు వెళ్లి అక్కడే ఉన్న పిఠాపురం నియోజవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు మర్రెడ్డిని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అనిశెట్టి నూకరాజు, మాగిరెడ్డి గంగబాబు, చేదులూరి రత్నాజీ, ఎరకం లోవరాజు,సిద్దా లవకుశ, కోలా వీరబాబు,అనిశెట్టి రాజా,దేవరెడ్డి బుజ్జి, పడాల శ్రీను,మొగలి సూరిబాబు,గిడుతూరి శివ, దాసం నందీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# జన సైనికుల ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ





గొల్లప్రోలు నవంబర్ 1:మనం న్యూస్ గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో శుక్రవారం జనసేన నాయకులు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో అర్హులైన పలువురికి పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ వార్డు సభ్యుడు,జనసేన నాయకుడు గొల్లపల్లి గంగా ఈశ్వరుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.1వ తేదీ ఉదయం 6 గంటల లోపు నుండే పెన్షన్ కార్యక్రమం లో పాల్గొని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు గొల్లపల్లి లోవరాజు,ఉమ్మిడి కొండ, గొల్లపల్లి వీరబాబు,కె. రాజు,గొల్లపల్లి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాలందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట/గోకవరం నవంబర్ 1:మనం న్యూస్. జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో అక్టోబర్ 31వ తేదీ అర్ధరాత్రి విద్యుత్ సార్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి గండేపల్లి మంగయ్య మ్మ,, బొజ్జపు లక్ష్మి కి చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి వారికి బియ్యం బట్టలు నిత్యవసర వస్తువులు అందించి ఎమ్మార్వో తో మాట్లాడి జరిగిన నష్టాన్ని కలెక్టర్ కు నివేదించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి బాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, దాసరి తమన్న దొర, సర్పంచ్ కాటమ స్వామి, గ్రామ టిడిపి అధ్యక్షులు దిండిరాజు, దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, పోతా బత్తుల శ్రీను, తోట బాబి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ ఎం ఎస్ ఫాజిల్



పోడూరు నవంబర్ 1 మనం న్యూస్ : పోడూరు లోని 0542007 నెంబర్ రేషన్ దుకాణం , అలాగే రేషన్ వాహనాన్ని శుక్రవారం పోడూరు తహసిల్దార్ ఎం.ఎస్ పాజిల్, పర్యవేక్షించారు. రేషన్ షాపులో బియ్యం కందిపప్పు పంచదార స్టాకును పరిశీలించారు. స్టాకు సరిపోవటంతో తాసిల్దార్ పాజిల్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్డుదారులను సరుకులు పంపిణీ పై ఆరా తీశారు. నెల నెల సక్రమంగా రేషన్ సరుకులు అందుతున్నాయని చెప్పడంతో దీనిపై కూడా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ ఐ కందుల రాంబాబు, వీఆర్వోలు డి.ఎన్.వి.చలం,వర్మ పాల్గొన్నారు.

# పేదల కష్టాలు టిడిపికి తెలుసు



కాట్రేనికోన నవంబర్ 1 మనం న్యూస్ రాష్ట్రంలో పేదలు పడే కష్టాలు టిడిపి ప్రభుత్వం గుర్తించిందని దానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావుపేర్కొన్నారు. దీపం 2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాట్రేనికోనలోని ఇండే న్ గ్యాస్ కార్యాలయం వద్ద శు క్రవారం జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా నాగిడి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏదైతే హామీలు ఇచ్చిందో అవన్నీ కూడా ఆర్థికంగా ఎంత కష్టమైనప్పటికీ కూటమిప్రభుత్వం వెనుకకు తగ్గడం లేదని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో పోలవరం నిర్మాణం అమరావతి అభివృద్ధి కార్యక్రమాలుశరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సిలిండర్లను అందరూ సద్వినియోగం పంచుకోవాలని ఆకాశం శ్రీనివాస్ పేర్కొన్నారు. సమావేశం అనంతరం అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి సునీల్ కుమార్, మాజీ జడ్పిటిసి సభ్యులు ఇసుకపట్ల వెంకటేశ్వర రావు,ఆకాశం శ్రీనివాస్, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వరరావు, పిఎస్ఎన్ రాజు, వెంట్రు సుధీర్, మోకా అప్పాజీ, శీలం సూర్యనారాయణ, సాన బోయిన ఏసు, విత్తనాల వెంకటరమణ, మాదే యోగేశ్వరి, ఎస్ వి ఎస్ రవివర్మ, జగడం విజయ్ కుమార్, కడలి వెంకట సత్యనారాయన, గ్రంధి నానాజీ, పచ్చమట్ల సూర్యనారాయణ రాజు, పెనమెత్స రవివర్మ, రేవు రమేష్, సత్తాల ప్రసాద్, కోటిపల్లి సత్యనారాయణ, జొన్నాడ రాజా రావు, వాసంశెట్టి రాజు, జంగా శ్రీనివాసరావు, బండారు ఏసు, గుబ్బల నాగేశ్వరావు, గ్యాస్ ఏజెన్సీ డీలర్ మేడా రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఐ.ఐ.టి (ముంబయి) వారిచే ఇల్యూమినేట్ వర్క్ షాప్



మైలవరం నవంబర్ 01 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు ఇ - సెల్, యల్.బి.ఆర్.సి.ఈ మరియు ఐ.ఐ.టి (ముంబయి) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇల్యూమినేట్ వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిక్ లాగ్ బిజినెస్ అడ్వైజర్ శ్రీసుమంత్ పెంట మాట్లాడుతూ స్టార్టప్ మరియు ఎంట్రప్రెనర్షిప్ గురించి సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ ఇ - సెల్ ని యల్.బి.ఆర్.సి.ఈ లో ఇంకా అభివృద్ధి చేస్తామని, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో తమ మేధా సంపత్తి ని పెంచుకోవాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి, డీన్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వి. సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్స్ గ బి.వి.ఎన్.ఆర్. శివకుమార్, ఏ.నరేంద్రబాబు, బి. రాంబాబు వ్యవహరించారు. కోఆర్డినేటర్ గ జి.అఖిల్ వ్యవహరించారు. పలు విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట నవంబర్ 1: మనంన్యూస్. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన దీపం 2.0 పథకాన్ని జగ్గంపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చడానికి దీపావళి నుండి దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించామని దీనికి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మీరు సిలిండర్ బుక్ చేసుకుని ఉచితంగా తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సిలిండర్ కు మనం డబ్బులు కడితే మనకు తర్వాత బ్యాంక్ అకౌంట్ లో ఆ డబ్బులు పడతాయని అంటున్నారు. దీనిని ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయినా నేను దీనిని వ్యతిరేకిస్తున్నానని డబ్బులు కట్టకుండానే సిలిండర్లు అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తానని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇప్పుడు దీపం పథకం, తరువాత ఉచిత బస్సు, డిసెంబర్ లో నిరుద్యోగ భృతి, సంక్రాంతికి ఆడబిడ్డ నిధి, ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం అన్ని పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏ నెహ్రూ అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లిశాల వద్ద 225 ఎకరాలతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అత్తులూరి నాగబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కామినేని జయశ్రీ, బచ్చల సుదీర్, ఎమ్మార్వో, ఎం డి ఓ, అధికారులు, సర్పంచులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నాడు మాజీ మంత్రి జోగయ్య లేఖాస్త్రాలు



### నేడు కూటమి ప్రభుత్వాన్ని పై విమర్శనాస్త్రాలు

పాలకొల్లు, నవంబర్ 1, మనం ప్రతినిధి: మాజీ ఎంపీ, మాజీ హెూం మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి వెంకట హరిరామ జోగయ్య కూటమి ప్రభుత్వంపై విశ్లేషణ పేరుతో విడుదల చేసిన విమర్శనాత్మక లేఖాస్త్రం శుక్రవారం చర్చనీయాంశమైంది.

### నాడు జోగయ్య తో పవన్ కళ్యాణ్ కు గురుతుల్య సంబంధం, నేడు దూరం:

రాజకీయాలు ఎప్పుడు ఎవరిని వేరు చేస్తాయో, ఎవరి తలరాతలు ఎలా రాసేస్తాయో తెలియని పరిస్థితి. అదే మాజీ ఎంపీ జోగయ్య, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య ఉండే సంబంధాలు కూడా ఎన్నికల పుణ్యమా అని దూరం చేశాయని చెప్పొచ్చు. ఎన్నికల ముందు వరకు జోగయ్య సలహాలు ను ప్రస్తుత డిప్యూటీ సీఎం కళ్యాణ్ ఎంతో ఉన్నతంగా స్వీకరించేవారు. ఎన్నికల ముందు ఓ సమయంలో కాపు రిజర్వేషన్ అమలు చేయాలని జోగయ్య ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే ఆ వయసులో వద్దని పవన్ కళ్యాణ్ వారించడంతో విరమించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు వరకు జోగయ్య పాదాలపై నీళ్లు నెత్తి మీద చల్లుకునేంత గురుభక్తి పవన్ కళ్యాణ్ కలిగి ఉండేవారు. ఎన్నికలకు కొద్ది రోజులు ముందుగానే జోగయ్య కుమారుడు ప్రకాష్ ఒక్కసారిగా జనసేన నుంచి వైసీపీలోకి జంప్ చేయడమే కాకుండా పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం జరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా జోగయ్య, పవన్ కళ్యాణ్ మధ్య గల గురు తుల్య సంబంధం కాస్త పటాపంచలు అయిపోయినట్లు అయ్యింది.

### నేడు కూటమి ప్రభుత్వం పై విమర్శనాస్త్రాలు ఇలా:

మాజీ మంత్రి జోగయ్య కూటమి ప్రభుత్వంపై వైసిపి ప్రభుత్వంతో పోల్చుతూ విశ్లేషణతో కూడిన విమర్శనాస్త్రాలు సంధించారు. కూటమి ప్రభుత్వం కూడా గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా గోదావరి జిల్లాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గోదావరి జిల్లాలు అభివృద్ధి చెందిన జిల్లాలుగా భావించి వదిలేయడం దురదృష్టకరమని కూటమి ప్రభుత్వం ఆ భావాల నుంచి బయటపడి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గోదావరి జిల్లాల అభివృద్ధి కి కృషి చేయాలని జోగయ్య డిమాండ్ చేశారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో పసికందు మృతి




### కుటుంబ సభ్యుల ఆందోళన

మైలవరం నవంబర్ 01 మనం న్యూస్:స్థానిక పీహెచ్సి ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య అధికారి నిర్లక్ష్యం గర్భస్థ శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బిపి కంట్రోల్ కావడం లేదని జి కొండూరు మండలం కోదూరు గ్రామానికి చెందిన కట్టా వరలక్ష్మి (25) అనే 9 నెలల గర్భిణి ఆశ వర్కర్ స్వర్ణ సహకారంతో తన తల్లితో కలిసి మైలవరం ప్రభుత్వ హాస్పిటల్?లో అడ్మిట్ అయింది. వరలక్ష్మిని పరీక్షించిన డాక్టర్ తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని బి.పిని అదుపు చేసేందుకు మెడిసిన్ అవసరమని తెలిపి మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 8 గంటలకు అదేవిధంగా బుధవారం ఉదయం 9 గంటలకు వైద్య సిబ్బంది మందులను అందించారని ఆ మందులు వేసుకున్న దగ్గర నుండి తన కూతురు చాలా బాధపడిందని తల్లి భవాని తెలిపింది. ఉదయం 10 గంటల సమయంలో కడుపులోని శిశువు మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారని, శిశువు ఏ విధంగా మృతి చెందినట్లు తమకు తెలియపరచ కుండా, మృత శిశువును నార్మల్గా బయటకు తీసేందుకు కావలసిన పరికరాలను బయట కొని తీసుకురమ్మని రాసి ఇచ్చినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటల వరకు మృత శిశువును బయటకు తీసేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకుండా విజయవాడ పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని లేనిపక్షంలో తల్లికి ప్రమాదమని తెలిపారని అన్నారు. బిడ్డను పోగొట్టుకొని ఉన్న తల్లికి ఏ ప్రమాదం జరుగుతుందోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వైద్య అధికారి నిర్లక్ష్యంతోనే శిశువును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి శిశువు మతిపై న్యాయ విచారణ చేపట్టి వైద్య అధికారిపై చర్యలు తీసుకోవాలని బంధువులు కోరారు.

### సూపర్నెండెంట్ వివరణ

జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలు డ్యూటి డాక్టర్ను సంప్రదించి తెలియజేస్తానని, ముందుగా తల్లి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ప్రైవేట్ అంబులెన్స్ను ఏర్పాటుచేసి తల్లికి తోడుగా డ్యూటీ డాక్టర్ను విజయవాడ జి జి హెచ్ కు పంపినట్లు హాస్పిటల్ సూపర్నెంట్ జయప్రకాష్ తెలిపారు.

# వైభవంగా జరిగిన డా. బాలచందర్ పదవీ విరమణ



పెనుగొండ నవంబర్ 1 మనం న్యూస్ : తెలుగు సాహిత్యానికి విశేష కృషిచేస్తూ తెలుగు అధ్యాపకునిగా ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దుతూ ముప్పది నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న యస్ వి కె పి %ఃడ% పి వి జూనియర్ కళాశాల తెలుగు శాఖాధిపతి ఏ జి యమ్ సి కన్వీనర్ డా. బాలచందర్ సాదే పదవీ విరమణ సన్మాన సభ 31.10.2024తేదీన డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన అత్యంత వైభవంగా జరిగింది.కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి బాలచందర్ సహజ కవియని సందర్భోచితంగా పాటలు కవితలు వ్రాసి జాతీయ పండుగలైన స్వాతంత్ర్య దినోత్సవం గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థులచే పాడించి వేదికకు వింతైన శోభను చేకూర్చడం ఆయనలోని ప్రత్యేకతయని ప్రశంసించారు సెక్రటరీ %ఃడ% కరస్పాండెంట్ డా. కె. ఆర్ రాజు మాట్లాడుతూ అధ్యాపక వృత్తికే వన్నె తెచ్చిన తెలుగు శాఖాధిపతి డా. బాలచందర్ అని వివిధ సాహిత్య వేదికలపై పాల్గొంటూ పలు ప్రపంచ రికార్డులు జాతీయ అంతర్జాతీయ అవార్డులు శతాధిక పురస్కారాలు సత్కారాలు పొందుతూ కళాశాల పేరును దశ దిశలా వ్యాపింప చేశారని డిగ్రీ కళాశాలకు డా. జి తమ్మయ్య గారు ఎంత ఘనత తెచ్చారో డా. బాలచందర్ జూనియర్ కళాశాలకు అలాంటి ఘనతనే తెచ్చారని సాహిత్య సాంస్కృతిక ఆధ్యాత్మిక కళారంగాలలో రాణిస్తున్న డా. బాలచందర్ బహుముఖ ప్రజ్ఞాశాలి యని ప్రశంసించారు విశ్రాంత ప్రిన్సిపాల్ డా. జి తమ్మయ్య బాలచందర్ విద్యార్థి దశ నుంచి యన్ యస్ యస్ వయోజనవిద్య అక్షరదీక్ష మున్నగు కార్యక్రమాలలో పాల్గొని అప్పటి కలెక్టర్ జె సి మహంతి చేతుల మీదుగా బెస్ట్ వాలంటీర్ అవార్డు అందుకున్నారని అన్నారు విశ్రాంత తెలుగు రీడర్ డా. రంకిరెడ్డి రామ్మోహనరావు బాలచందర్ నా శిష్యుడని చెప్పడానికి గర్విస్తున్నానని పద్యం గద్యం హృద్యంగా బోధిస్తాడని గజళ్ళు గేయాలు రచించి తరగతి గదిలో పాడి విద్యార్థులను పరవశింపచేస్తాడని సహస్రాధికంగా కవితలు గేయాలు గజళ్ళు వివిధ ప్రక్రియలలో సాహిత్యాన్ని వ్రాస్తూ పలు ప్రపంచ రికార్డులు సుమారు నూరు అవార్డులు అనేక పురస్కారాలు ప్రశంసాపత్రాలు పొంది కవిరత్న కవిశ్రేష్ఠ కళారత్న సాహిత్యభూషణ్ బెస్ట్ హ్యూమానిటేరియన్ గురుకీర్తికిరీటి గురువందన గురుస్పందన గురుపరంపర ఆంధ్ర కేసరి సేవారత్న సాహిత్య సేవారత్న విశిష్టసేవారత్న జాతీయ ఉపాధ్యాయ రత్న మున్నగు బిరుదులు పొంది ఉపన్యాస చక్రవర్తిగా వెలుగొందుతున్నాడు అన్నారు విశ్రాంత ప్రిన్సిపాల్ పిబివియస్ ఆదికేశవస్వామి డా. బాలచందర్ అంకితభావంతో పాఠం చెబుతూ ఎప్పటికప్పుడు తనను తాను మలచకుంటూ ఆబాలగోపాలాన్ని రంజింపచేసే ఆంధ్రోపాన్యాసకుడని అభినందించారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు తెలుగు అధ్యాపకునిగా బాలచందర్ సార్థకనామధేయుడని మన కళాశాల వార్షికోత్సవాలలో సార్వభౌముడు హరిశ్చంద్ర ఏకపాత్రాభినయాలు ప్రదర్శించి కళారత్నగా ఖ్యాతి గాంచారని ఇలాంటి అధ్యాపకుడు నభూతో నభవిష్యతి యని చెప్పడంలో అతిశయోక్తి లేదని అన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవివి సూర్యనారాయణ మాట్లాడుతూ బాలచందర్ గారు నేను ఒకేసారి ఉద్యోగాలలో ప్రవేశించాము తెలుగు అధ్యాపకునిగా తనకు తానే సాటి యని తన రికార్డును తానే తిరిగి రాసుకునేంతగా ఆయన చంద్రశ్రీ కలానికి పదును పెట్టి సందర్భాను సారంగా కవితలు వ్రాస్తూ సమాజానికి సేవలందిస్తున్నారన్నారు ముప్పై నాలుగేళ్ల అనుభవం ఉన్న అధ్యాపకుడు రిటైర్డ్ కావడం కళాశాలకు తీరని లోటు అయినప్పటికీ ఉద్యోగ విరమణ తప్పని సరి అన్నారు సన్మాన గ్రహీత డా. బాలచందర్ మాట్లాడుతూ పలు సాహిత్య వేదికలతో కలసి జాతీయ సభ్యునిగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నానని తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం)ఉభయ గోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ గా మానవత పూర్వ అధ్యక్షులు ప్రస్తుత అడ్వైజరీ బోర్డు మెంబర్ గా ఆస్కా వ్యవస్థాపక చైర్మన్ గా మా జూనియర్ కళాశాల ఏ జి యమ్ సి కన్వీనర్ గా కల్చరల్ సెక్రటరిగా సేవలు అందిస్తూ నేడు పదవీ విరమణ చేస్తున్న తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికందరికీ కృతజ్ఞతలు తెలిపారు తాను రచించిన గురువు గజల్ పదవీ విరమణ గేయం పాడి సభను అలరించారు అనంతరం కళాశాల పాలకవర్గం డా. బాలచందర్ దంపతులను ఘనంగా సత్కరించారు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది బంధువులు స్నేహితులు శాలువాలు మెమొంటోలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు పూర్వ విద్యార్థులు గజమాలతో సత్కరించి గురువు పట్ల వారికున్న అభిమానాన్ని చాటుకున్నారుబాలచందర్ గారి శిష్యుడు డా. ఉన్నమట్ల మునిబాబు సన్మానం పత్రం చదివి గురువుకు నీరాజనాలందించాడు ఇంకా ఈ కార్యక్రమంలో బాలచందర్ గారి ఐపూర్వ శిష్యులు బండి ప్రసాద్ పలివెల శ్రీనివాస్ మాకా ప్రకాష్ మణికంఠ జెంట్రీ శ్రీనివాస్ మున్నగు శిష్యులు శతాధికంగా పాల్గొని బాలచందర్ ను ఊరేగింపుగా తీసుకెళ్లి వీడ్కోలు పలికారు..

# జగ్గయ్యపేటలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని లంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం





జగ్గయ్యపేట నవంబర్ 1 మనం న్యూస్రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం 2 పథకంలో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అంటించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ లు లాంచనంగా ప్రారంభించారు.జగ్గయ్యపేట పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు లోపల గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాములు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘు రామ్ లు మాట్లాడుతూపేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ గారు నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు అన్నారు.పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందన్నారు.మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికల వేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందనీ ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అన్నారు.వంటింటిపై భారం తగ్గించడంలోముందడుగుగా మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారన్నారు.మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలయిన దీపావళి వెలుగులు నింపబోతున్నారు. పేదల జీవన ప్రామాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా పగడ్బందీగా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందించిందన్నారు.రాష్ట్రంలోని 1కోటి 47 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరనుంది. ఇందుకు గాను రూ.2684 కోట్ల ఆర్థిక భారం కూటమి ప్రభుత్వం భరించనుంది అని అన్నారు.ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ని తెలియచేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, తెలుగుదేశం నేతలుముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, గడ్డం హుస్సేన్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిల్ సభ్యులుకన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, నేతలుపూసల పుల్లారావు,దువ్వాల రామకృష్ణ,మీసాల చిట్టిబాబు, నోముల రఘు, కాకులపాటి కృష్ణమోహన్, నూకల బాలకృష్ణ, ప్రకాష్, కళ్యాణం సూర్యప్రకాశ్, చిలుకూరి కార్తీక్, పసుమర్తి మహేష్, నాయిని రజిని, పితాని శ్రీనాథ్ మరియు జనసేన నాయకులు షౌకత్ అలీ, ఈమని కిషోర్, మోసిన్ మరియు కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజగ్గయ్య పేటలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పించిన జగ్గయ్యపేట ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట నవంబర్ 1 మనం న్యూస్ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో సాయిబాబా గుడి రోడ్డు నందు ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహానికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు నేతలు కార్యకర్తలు అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం అవతరణకు కృషి చేసిన పొట్టి శ్రీరాములు లాంటి ఎందరో మహానుభావులును వారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర అవతరణ కోసం నిస్వార్ధంగా తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన కార్యసాధకుడు అమర జీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు, నేటి యువతరం అమరజీవిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హ్యాపీ జున్నీసాఫిరోజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టేం మనోహర్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చోడవరపు జగదీష్, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ సూరిబాబు, న్యాయవాది సత్యశ్రీనివాస్, నరసింహారెడ్డి, మన్నే అప్పారావు, ఉప్పెల్లి పెంటయ్య, గోగుల వెంకయ్య, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి పట్టుకొమ్మలు పల్లె సీమలు



- పట్టణాలకు ధీటుగా పల్లె సీమల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.
- ఒకే రోజులో మూడు చిన్న గ్రామాలకు రూ 1 కోటి 80 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం.
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, నవంబర్ 1, మనం ప్రతినిధి:శుక్రవారం పాలకొల్లు మండలం కాపవరం,వాలమర్రు, అరట్లకట్ట గ్రామాల్లో రూ 1 కోటి 80 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు,శిలాఫలకాలను మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి - ఎన్డీఏ ప్రభుత్వంలోనే సాధ్యం అని ప్రజలు నమ్మి భారీ మెజార్టీతో మంచి ప్రజాతీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు.రూ 14 లక్షల కోట్లు లోటు ఉన్నను సంక్షేమం అభివృద్ధికి నిధులు కొరత లేదని, దశలవారిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతామని అన్నారు. ప్రమాణస్వీకారం అయిన వెంటనే మూడు వేల రూపాయలు పెన్షన్ ను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి మొత్తం ప్రతి గడపకు వెళ్ళి అందించామన్నారు.నిరు పేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో 200 దాకా అన్న క్యాంటీన్లు ప్రారంభించి, కేవలం పదిహేను రూపాయలకే మూడు పూటలు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం అని 16 వేల 500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామని అన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాసు సిలెండర్ల మహిళలకు ఈరోజు నుండి అందజేస్తున్నామని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ల్యాండు టైటిల్ యాక్టు రద్దు, రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం డబ్బులు మన ప్రభుత్వంలో రైతులకు చెల్లించామని తెలిపారు.గత ప్రభుత్వం అధినేత తండ్రి పదవి అడ్డుపెట్టుకుని 1 లక్ష కోట్లు రూపాయలు, ఒక్కసారి అవకాశం అని అయిదు ఏళ్లు పాలించిన కాలంలో 7 లక్షల కోట్లు మొత్తం 8 లక్షలు కోట్లు అక్రమ సంపాదన ప్రజలదని, ఆ సంపాదన రాష్ట్ర ప్రజలకు చేరాలని, రాష్ట్రంలో ఉన్న అప్పులు సగం తీరతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో మన రాష్ట్రానికి పరిశ్రమలు నెలకొల్పడానికి అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయని ఇది మంచి శుభ పరిణామం అన్నారు. రానున్న ఐదేళ్లలో యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, సి.హెచ్. వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు, జి. వెంకటరత్నం, గ్రామ సర్పంచులు రుద్రరాజు శ్రీనివాసరాజు, కోలాటి రాధ, గంటా సత్యనారాయణ, యంపిటిసి సభ్యులు చింతపల్లి సాయి బాబు, యాండ్ర శైలజ కుమారి, నాయకులు ఉన్నమట్ల కబర్ధి,కోడి విజయ భాస్కర్, బోనం చినబాబు,మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,పాముల రజనీ కుమార్, అంగర వీరభద్ర కుమార్, అందే కోట వీరభద్రరావు, ఉద్దరాజు రామకృష్ణంరాజు, పాలవలస తులసీరావు,బందెల భాస్కరరావు, వివిధ శాఖల మండల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు,ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తి గా తీసుకోవాలి



మైలవరం నవంబర్ 01 మనం న్యూస్:స్థానిక లకి రెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు ప్రసంగిస్తూ స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధాని గా, భారత ఉక్కు మనిషి పటేల్ గా ఈ దేశాన్ని ఒక యూనిటీ గా ఉంచడానికి అయన చేసిన కృషిని ఏంతో గొప్పది అని కొనియాడారు, ఆయన జయంతి ని నేషనల్ యూనిటీ డే గా జరుపుకుంటున్నాము. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ భారత ఉక్కు మనిషి పటేల్ ఈ దేశానికి చేసిన కృషి ఏంతో గొప్పది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ .యమ్ శ్రీనివాసరావు, డీన్ స్. పిచ్చి రెడ్డి, వివిధ విభాగాధిపతులు, ఎన్. ఎస్ .ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ .బి.శివహరి ప్రసాద్, లాలం నరేంద్ర పాల్గొన్నారు.

# వెల్వడం గ్రామం లో కచేరి సావిడీ దగ్గర సభ్యత్వ నమోదు కార్యక్రమం



మైలవరం నవంబర్ 01 మనం న్యూస్: నియోజకవర్గ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల ప్రకారం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రభాకర్, సెక్రటరీ గుంజి రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో వెల్వడం గ్రామం లో కచేరి సావిడీ దగ్గర సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 100 మంది తమ సభ్యత్వాలను పునరుద్ధరణ మరియు కొత్త సభ్యత్వం లు నమోదు చేయించుకున్నారు .ఈ యొక్క కార్యక్రమంలో ప్రత్తిపాటి ప్రభాకర్, గుంజి రాంప్రసాద్, చనమోలు పూర్ణయ్య, గురజాల పకీరయ్య, సురేష్, గోచిపాత నవీన్, ప్రత్తిపాటి నాగేశ్వరరావు, గరికపాటి జయరాజు, పొదిలి రోశయ్య, బెల్లంకొండ జమలయ్య, ప్రత్తిపాటి రవితేజ, ప్రత్తిపాటి శ్రీను, చిన్న శ్రీను, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమతి ఇందిరా గాంధీ 40 వ వర్ధంతి



అమలాపురం నవంబర్ 1 మనం ప్రతినిధి అమలాపురం పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి అధ్యక్షతన అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 40 వ వర్ధంతి అమలాపురం పట్టణంలో జడ్పీ హైస్కూల్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ దేశంలో గాంధీ కుటుంబం తప్ప మరే కుటుంబము, మరే పార్టీ నాయకులు కాని ప్రాణ త్యాగం చేసిన వారు లేరని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులు శ్రీ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి గా చేసేవరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఇందిరా గాంధీ ఈ దేశ ప్రజల కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమము ను ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ కులాలు ప్రజలకు భూమి లేని, యిండ్లు లేని పేద ప్రజలకు భూములను, ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత శ్రీమతి ఇందిరా గాంధీ దేనని కొనియాడారు. రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బ్యాంక్ లను జాతీయం చేసి పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని,దేశ క్షేమం కోసం తన ప్రాణాలను తృణప్రాయం గా లెక్క చేయకుండా తన చివరి రక్తపు బొట్టు వరకూ ఈ దేశ ఐక్యత కోసం, మత తత్వ నికి వ్యతిరేకం పోరాడిన వీర వనిత శ్రీమతి ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు అందరు కలసికట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చా రు. కార్యక్రమంలో ఎసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణ రావు, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు, జోగి అర్జునరావు, పేరి శర్మ, మహబూబ్ షకిలా, ముళేటి వెంకటేశ్వరరావు, పులుసుగంటి ప్రకాష్, వస్కా బాబు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# జై శ్రీ దుర్గా భవాని టాక్సీ స్టాండ్ డ్రైవర్సు వానర్స్ నూతన కమిటీ ఎన్నిక



మైలవరం నవంబర్ 01 మనం న్యూస్: జై శ్రీ దుర్గా భవాని టాక్సీ స్టాండ్ డ్రైవర్సు %డ% వానర్స్ నూతన కమిటీ ఎన్నిక వెల్వడం గ్రామంలోని పేరంటాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీని టాక్సీ యూనియన్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ప్రతిపాటి రవితేజ (కిరణ్ ), ఉపాధ్యక్షుడిగా కంచన పాండురంగారావు, కార్యదర్శిగా మల్లారపు గోపి, సహాయక కార్యదర్శిగా మల్లారపు సాంబయ్య, కోశాధికారిగా గాళ్ళ వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా మాదు జయరాం ప్రసాద్, గోరంట్ల తిరుపతిరావు లు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ప్రతిపాటి రవితేజ (కిరణ్ ) మాట్లాడుతూ యూనియన్ అభ్యున్నతికి సాయి శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. నూతన కమిటీకి యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 1 మనం న్యూస్అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తొర్రగుంటపాలెం ఆర్టీసీ కాలనీ మరియు మండలంలోని తిరుమలగిరి లో స్వయంగా ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అర్హులకు పెన్షన్లను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, సమర్థవంతమైన పరిపాలన నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పింఛన్లు పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో నితిన్, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, సుంకర వెంకటేశ్వరా చారి, యామర్తి బోస్ యాదవ్, పూసల పుల్లారావు,చిలుకూరి కార్తీక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని తిరుమలగిరిలో

పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిరుమలగిరిలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఇంటింటికి వెళ్లి స్వయంగాపెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని ఇచ్చిన మాట ప్రకారం ఒకటవ తేదీ నాటికి అర్హులందరికీ పెన్షన్లనుఅందజేస్తుందని అన్నారు .గత ప్రభుత్వం పెన్షన్ దారులకు భరోసా కల్పించలేక పోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మొత్తాన్ని పెంచి అర్హులకు అందిస్తున్నారని రానున్న రోజుల్లోమరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తారని అన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరికలు



జగ్గయ్యపేట నవంబర్ 1 మనం న్యూస్ జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గారి సమక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గం, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామం జంగాల కాలనీ కి చెందిన నాయకులు జిల్లా బేడ-బుడగ జంగం అధ్యక్షులు పెళ్ళూరి వెంకటేశ్వర్లు, గ్రామానికి చెందిన గుంజ తిరుపతిరావు , తూరపాటి యాకోబు , పల్లపు అర్జునరావు , దొంగల రామయ్య , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సామినేని ఉదయభానుసాదరంగా ఆహ్వానించి చిల్లకల్లు గ్రామం నందు జనసేన పార్టీని బలోపేతం చేయాలని వారిని కోరారు. ఈ చేరికల కార్యక్రమంలో చిల్లకల్లు గ్రామ జనసేన నాయకులు కటికొల ఇజ్రాయిల్ బాబు , రామిశెట్టి రామారావు , గొర్రెపాటి సుదర్శన్ తదితర నేతలు పాల్గొన్నారు

## అపార్ కార్డులపై దృష్టి పెట్టాలి

**డీఈవో నారాయణ**



పాలకొల్లు,నవంబర్1, మనం ప్రతినిధి:పాలకొల్లు మండలం పరిధిలో ఉన్న మండల వనరుల కేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ విద్యార్థుల అపార్ కార్డు ల చేయటంలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే ప్రధానోపాధ్యాయులు తక్షణమే ఎంఈఓ ని సంప్రదించాలని అపార్ కార్డులపై దృష్టి పెట్టాలని. నవంబర్ 14 న జరిగే పేరెంట్స్ మీటింగ్ జయప్రదం అగుటకు పేరెంట్స్ ని మోటివేషన్ చేయాలని. ఎఫ్ ఏ వన్ మార్కులు ఆన్లైన్ చేయాలని, మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా విద్యార్థులు అందరూ తినేటట్లు ఉపాధ్యాయుల . ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని, ఆదేశించారు. పలు అకాడమిక్ విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి.మండల విద్యాశాఖ అధికారులైన గుమ్మల్ల వీరస్వామి, గంగాధర శర్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐ.ఐ.టి (ముంబయి) వారిచే ఇల్యూమినేట్ వర్క్ షాప్



మైలవరం నవంబర్ 01 వుదయం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు ఇ - సెల్, యల్.బి.ఆర్.సి.ఈ మరియు ఐ.ఐ.టి (ముంబయి) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇల్యూమినేట్ వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిక్ లాగ్ బిజినెస్ అడ్వైజర్ శ్రీసుమంత్ పెంట మాట్లాడుతూ స్టార్టప్ మరియు ఎంట్రప్రెనర్షిప్ గురించి సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ ఇ - సెల్ ని యల్.బి.ఆర్.సి.ఈ లో ఇంకా అభివృద్ధి చేస్తామని, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో తమ మేధా సంపత్తి ని పెంచుకోవాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి, డీన్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వి. సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్స్ గ బి.వి.ఎస్.ఆర్. శివకుమార్, ఏ.నరేంద్రబాబు, బి. రాంబాబు వ్యవహరించారు. కోఆర్డినేటర్ గ జి.అఖిల్ వ్యవహరించారు. పలు విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ బాధ్యత

### నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్





నిడదవోలు నవంబర్ 1 మనం న్యూస్ ప్రజల సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బును పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. పేదల కళ్లలో ఆనందం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కంటే ముందుగా స్థానికంగా ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మంత్రి దుర్గేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పట్టిసీమ శైవ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి

**ఆలయ కార్యనిర్వాహన అధికారి చాగంటి సురేష్ నాయుడు..**

**నవంబర్ పదిహేనున " గోదావరి హారతి"**

**నవంబర్ ఇరవై ఐదున "లక్ష దీపోత్సవం"**



పోలవరం,నవంబర్ 1 (పోలవరం, నవంబర్ 1,(మనం న్యూస్): మండలంలో పట్టిసీమ శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాసంలో వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండ అన్ని రకముల ఏర్పాట్లు పూర్తి చేసామని ఆలయ కార్య నిర్వాహన అధికారి చాగంటి సురేష్ నాయుడు తెలిపారు. కార్తీ మాసంనెలరోజుల పాటు దేవస్థానం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల నవంబర్ రెండవ తేదీ శనివారం నుండి డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం వరకు కార్తీక మాసం సందర్భంగా పరమేశ్వరుడికి అభిషేకములు,ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. నవంబర్ పదిహేనవ తేదీ శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు పట్టిసం గోదావరి రేవు వద్ద వైభవంగా" గోదావరి హారతి" అనంతరం స్వామివారి జ్వాల తోరణం సేవా కార్యక్రమం జరుగుతుందన్నారు. నవంబర్ ఇరవై ఐదవ తేదీ సోమవారం సాయంత్రం ఆరు గంటలకు స్వామి వారి దేవస్థానం వద్ద "లక్ష దీపోత్సవం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమాలకు యావన్మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ఆయన కృపాకటాక్షములు పొందవలసినదిగా ఆలయ కార్య నిర్వాహన అధికారి చాగంటి సురేష్ నాయుడు కోరారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### గుంతల లేని రహదారులు ఏర్పాటు చేస్తాం

### మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని.



ఆచంట నవంబర్ 1 మనం న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఉచితంగా కూటమి ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం ఆచంట మండలం భీమలాపురం ఆచంట గ్రామాల్లో దీపం టు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి అర్హత ధ్యేయంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి అందించాలని అదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు .రాష్ట్రంలో 2684 కోట్ల రూపాయలు ఖర్చు చేసి దీపం పథకాన్ని ఉచిత గ్యాస్ సిలిండర్ ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఈ సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో గుంత లేని రహదారుల నిర్మాణం ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళంలో శ్రీకారం చుడుతున్నారని చెప్పారు గత ఐదేళ్లలో గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ అప్పు చేసి సంక్షేమ అప్పు చేసి సంక్షేమ పథకాల అమలు చేశారని అభివృద్ధి శూన్యం అభివృద్ధి శూన్యం అని విమర్శించారు .కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకులు రాగద్వేషాలు కక్ష సాధింపులతో ప్రతి పక్ష పార్టీలకు అర్హత ఉన్న పథకాలు దక్కలేదని ఆరోపించారు. వైసిపి పార్టీ వారికి సైతం అర్హత ఉంటే అమలు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి అని 2019లో దీపం పథకం ద్వారా కనెక్షన్లు ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ లో అందిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో పథకాలు అమలు చేసి తీరుతామని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఫోన్ నెంబర్ ఈ కేవైసీ కి అనుసంధానం చేయాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి ఉచిత కుళాయి అందించేందుకు ఆచంట నియోజకవర్గానికి మరో వంద కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించామని పితాని సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, సర్పంచ్ గుబ్బల మాధవ్ , సరోజినీ, జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి, వైస్ ఎంపీపీలు నాగరాజు ,శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కేత మీరయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మం. సుబ్బారావు, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులు అయిన నిరుపేదలు అందరికీ దీపం -2 పథకం ద్వారా సంవత్సరానికి 3 ఉచిత గ్యాసు సిలిండర్లు పంపిణీ.



**పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో దీపం -2 లాంఛనంగా ప్రారంభం.**

**బుక్కు చేసుకున్న 24 నుండి 48 గంటల్లో సిలిండరు డెలివరీ.**

**48 గంటల్లో నేరుగా లబ్దిదారులకు ఉచిత గ్యాసు రాయితీ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ.**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు, నవంబర్ 1, మనం ప్రతినిధి:శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం పాలకొల్లు మండలం పులపల్లి పంచాయతీ వద్ద దీపం -2 లాంఛనంగా ప్రారంభించి, స్వయంగా రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి. రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా లబ్ధిదారుని ఇంటికి గ్యాసు సిలిండరును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దీపం పథకం, డ్వాక్రా పథకాలు తెలుగుదేశం పార్టీ హయాంలోని ప్రారంభించారని, మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు, ధైర్యం నింపాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో సూపర్ సిక్స్ ప్రధాన అంశం దీపం-2 పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాసు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని దీపావళి పండగ సందర్భంగా రాష్ట్రంలో నిరుపేదలందరికీ అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీకాకుళం జిల్లా నుండి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఇది ఎవరెవరికి వర్తిస్తుంది ఎప్పటి లోగా బుక్కు చేసుకోవాలనే అంశాలపై యంత్రాంగం ప్రజలకు అవగాహన కలిపిస్తోందన్నారు. దీపం-2 పథకం కింద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదన్నారు. సాధారణ పద్ధతిలోనే గ్యాసు బుక్కు చేసుకోవాలని, బుక్కు అయినట్టు ఏజెన్సీ నుంచి మెసేజ్ వస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి కూడా సందేశం వస్తుందనీ సిలిండరు డెలివరీ సమయంలో మామూలుగానే పూర్తి సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే తదుపరి 48 గంటలలో రాయితీ సొమ్ము గ్యాసు కనెక్షన్ లింకు అయిన బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. ప్రతీ నాలుగు నెలలకోసారి ఉచిత సిలిండరును లబ్దిదారులకు అందిస్తారన్నారు. మొదటి సిలిండరు 2025 మార్చి 31 లోపు ఎప్పుడైనా బుక్కు చేసు కోవచ్చునని, రెండవ సిలిండర్ కొరకు జూలై 31 లోపు, మూడవ సిలిండర్ కొరకు నవంబర్ 30 లోపు బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కాల వ్యవధిలలో ఒక్కొక్క ఉచిత సిలిండరును వినియోగించు కోవచ్చునన్నారు. ఈ పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ ఉచిత సిలిండర్లు ఇస్తారనీ గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరున ఉన్నా పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండరు పథకం పై ప్రజల్లో ఉన్న సందేహాల నివృత్తికి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కలిపిస్తున్నామనీ గ్యాస్ ఏజెన్సీల నిర్వా హకులు, డెలివరీ సిబ్బంది ద్వారా కూడా వినియోగ దారులకు తెలియజేస్తున్నారని అన్నారు. ఎవరికైనా పథకం అందకపోతే సమీపంలోని గ్రామ,వార్డు సచివాలయాలకు గాని, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయంలోని రాష్ట్ర వినియోగదారుల సేవా కేంద్రంలోని 1967 టోల్ ఫ్రీ నంబరుకు గానీ ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేద ప్రజలకు ఆలంభనగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాసు సిలిండర్లను అందించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో 4.63 లక్షల ఎల్పీజీ లబ్దిదారులకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. దీనికి రూ.117 కోట్లు ఖర్చు అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా రూ.4,600 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. జిల్లాలో 2.30 మంది కి పెన్షన్లు అందజేయడానికి సుమారు రూ.97 కోట్ల రూపాయలు ప్రతినెలా ఖర్చు అవుతుంది అన్నారు. గత ఐదు నెలలుగా పెంచిన పింఛన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు అయ్యేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసి రాజు,మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు,డియస్ వో యన్.సరోజ, తహాశీల్దారు వై.దుర్గా కిషోర్, ఏయస్ వో యం.రవి శంకర్, మండల వివిధ శాఖల అధికారులు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి,కోడి విజయ భాస్కర్, బోనం చినబాబు,మామిడిశెట్టి పెద్దిరాజు,గొట్టు ముక్కల గాంధీ భగవాన్ రాజు,మహ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాస రావు,పాముల రజనీ కుమార్, పెనుమత్స రామభద్రి రాజు, వేగేశ్న శ్రీహరి రాజు, నున్నబోయిన నాగరాజు, గోనెడ రామకృష్ణ, గబిడి నరసింహారావు, గుబ్బల ప్రసాదు, షేక్ మీర, పాలపర్తి చాంద్ రాజు, కుక్కల నరసింహులు, కడలి నాగరాజు, షేక్ రబ్బాని, ఈద శివ, గూడూరు లక్ష్మణ్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసీ రావు, పీతల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి దీపం 2 లో ఉచిత గ్యాస్ సీలిండర్ లు

### మంత్రి సుభాష్



అమలాపురం నవంబర్ 1: మనం ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో భాగమైన దీపం-2 పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని దీపావళి పండగ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీదేవి గ్యాస్ ఏజెన్సీ నందు ప్రారంభించుకోవడం జరిగిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. స్థానిక వైపుణ్య దుర్గాదేవి ఇంటి నందు దీపం-2 పథకాన్ని మంత్రి గ్యాస్ పొయ్యి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వినియోగదారులు సిలిండర్లను బుక్ చేసుకుంటున్నారన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శ్రీకాకుళం జిల్లా నుండి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఇది ఎవరెవరికి వర్తిస్తుంది ఎప్పటి లోగా బుక్ చేసుకోవాలనే అంశాలపై యంత్రాంగం ప్రజలకు అవగాహన కలిపిస్తోందన్నారు. దీపం-2 పథకం కింద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందనీ ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,47,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ఆయన తెలిపారు. 2025 మార్చి 31 వరకు మొదటి సిలిండర్ బుకింగ్ కు అవకాశం ఉందన్నారు. సాధారణ పద్ధతిలోనే గ్యాస్ బుక్ చేసుకోవాలనీ, బుక్ అయినట్టు ఏజెన్సీ నుంచి మెసేజ్ వస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి కూడా సందేశం వస్తుందనీ సిలిండర్ డెలివరీ సమయంలో మామూలుగానే పూర్తి సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే తదుపరి 48 గంటలలో రాయితీ సొమ్ము గ్యాస్ కనెక్షన్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. ఉచిత సిలిండర్లకు అర్హులైనవారి ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ యాక్టివ్ గా ఉండాలనీ, అలా లేకపోతే గ్యాస్ ఏజెన్సీలోనూ, లింక్ అయి ఉన్న బ్యాంకులోనూ ఈకేవైసీ చేయించుకోవాలనీ గ్యాస్ ఏజెన్సీలో ఇచ్చిన నెంబరు నుంచే సొంతంగా బుక్ చేసుకోవడం మంచిదన్నారు. ప్రస్తుతం ఉన్న ధరను సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారులు ఆ మొత్తాన్ని చెల్లించాక ప్రభుత్వం నుంచి రాయితీ రూపంలో ఆ మొత్తం బ్యాంకు ఖాతాలో పట్టణ ప్రాంతాలలో 24 గంటలు గ్రామీణ ప్రాంతాలలో 48 గంటలలో జమవుతుందన్నారు. ఈ పథకం కింద ప్రతీ నాలుగు నెలలకోసారి ఉచిత సిలిండరును లబ్దిదారులకు అందిస్తారన్నారు. మొదటి సిలిండర్ను 2025 మార్చి 31 లోపు ఎప్పుడైనా బుక్ చేసు కోవచ్చునని, రెండవ సిలిండర్ కొరకు జూలై 31 లోపు, మూడవ సిలిండర్ కొరకు నవంబర్ 30 లోపు బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కాల వ్యవధిలలో ఒక్కొక్క ఉచిత సిలిండరును వినియోగించుకోవచ్చునన్నారు. ఈ పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ ఉచిత సిలిండర్లు ఇస్తారనీ గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరున ఉన్నా పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండరు పథకం పై ప్రజల్లో ఉన్న సందేహాల నివృత్తికి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కలిపిస్తున్నామనీ గ్యాస్ ఏజెన్సీల నిర్వా హకులు, డెలివరీ సిబ్బంది ద్వారా కూడా వినియోగదారులకు తెలియజేస్తున్నారన్నారు. ఎవరికైనా పథకం అందకపోతే సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలకుగాని, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయంలోని రాష్ట్ర వినియోగదారుల సేవా కేంద్రంలోని 1967 టోల్ ఫ్రీ నంబరుకు గానీ ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాల వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే సంకల్పంతో మూడు సిలిండర్లను ఉచితంగా అర్హులైన పేద కుటుంబాలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ దీపం-1, దీపం-2 పథకాలు తోపాటుగా డ్వాక్రా సంఘాలకు ఆర్థిక స్వాతంత్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని తెలిపారు. గతంలో ధనిక వర్గాల వారికి మాత్రమే ఉండే గ్యాస్ సిలిండర్లు పేద వర్గాలకు చేర్చడానికి దీపం-1 ద్వారా1999 లో ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపారన్నారు. నేడు బ్యాంకులలో ఎటువంటి పూచీ కత్తులు లేకుండా డ్వాక్రా సంఘాలకు రుణాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళల జీవితాలలో ఆర్థిక స్వాతంత్రతను తీసుకువచ్చారని తెలి పారు. పేద వర్గాల వారికి ఆర్థిక భరోసాను కల్పిం చాలనే తపనతో నిరం తరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి మాట్లాడు తూ 1999లో దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి కట్టెల పొయ్యితో అనారోగ్యం పాలవుతున్న మహిళలకు విముక్తి కల్పించారని అదేవిధంగా దీపం-2 క్రింద పేద కుటుంబాల వారు ఆదాయాన్ని పెంచే దిశగా ఏడాదికి మూడు సిలిండర్లను పూర్తి రాయితీతో అందించ డానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. నాలుగు నెలలకు ఒక మారు ఒక సిలిండరు చొప్పున ఏడాదికి మూడు సిలిండర్లకు గాను సు మారుగా రూ.2500 లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేద కుటుంబాలకు లబ్ది సమకూరనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, జిల్లా పౌర సరఫరా అధికారి ఉదయ భాస్కర్, వార్డు మెంబర్లు , సత్యలక్ష్మి, వెంకటలక్ష్మి, నల్ల స్వామి, రామ స్వామి, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

